



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 7 మార్చి 2025 11 పేజీలు


# మాజీ సర్పంచుల బిల్లులు వచ్చేనా..!!

- అప్పులు తీరేనా....?
- గత ప్రభుత్వ నిర్లక్షమా....?
- అధికార ప్రభుత్వ అలసత్వమా...?
- ఆగమవుతున్న మాజీ సర్పంచ్, ఎంపిటిసిల బ్రతుకులు..

**సూర్య, వీణవంక**

గత ప్రభుత్వ పాలనలో గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా సర్పంచుల ఆరాటం వారికి శాపంగా మారిందా....? అభివృద్ధి పనులపై ప్రభుత్వాన్ని నమ్మడమే మోసమా....? గత ప్రభుత్వం పట్టించుకోక పాయే....? అధికార ప్రభుత్వం బిల్లులు చెల్లించక పాయే....? ఎలా మా అప్పులు తీరేది....? అంటూ మాజీ సర్పంచులు, ఎంపిటసిలు,తలలు బాధుకుంటున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఎస్.ఎఫ్.సి, ఎఫ్.ఎఫ్.సి, ఎస్.డి.ఎఫ్, ఈజిఎస్ గ్రాంట్, గ్రామపంచాయతి నిధులతో గ్రామాలలో ప్రజా ప్రతినిధులు చేసిన పనులకు లక్షల రూపాయల బిల్లులు రాక... చేసిన అప్పులు తీర్చక టెన్షన్లతో సతమతమవుతున్నారు. గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ.... చేసిన అభివృద్ధిని గ్రామ ప్రజలకు చూపించాలనే లక్ష్యంతో అప్పులు చేసి ప్రభుత్వం ఇచ్చిన హామీ, అధికారులు చెప్పిన మాటలు నమ్మి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి పనులు పూర్తి చేసినప్పటికి, అట్టి బిల్లులు రాకపోవడంతో అనేక మంది మాజీ ప్రజా ప్రతినిధులు ఆవేదనకు గురవుతున్నారు. 2లో..




## కోరుట్ల మున్సిపల్ కమిషనర్ తిరుపతి సస్పెండ్...

- నేనే రాజు నేనే మంత్రి కథనానికి స్పందించిన ఉన్నతాధికారులు
- పూర్తి స్థాయిలో దర్యాప్తు

**సూర్య ఎఫెక్ట్**



**సూర్య కోరుట్ల నియోజకవర్గం**

కోరుట్ల మున్సిపల్ కమిషనర్ తిరుపతి సస్పెండ్ అయ్యారు. సూర్య పత్రికలో ఈ నెల 2 న "నేనే రాజు నేనే మంత్రి" కథనం (మిగతా 2లో)

## కరీంనగర్‌లో ప్రేమ జంట ఆత్మహత్య

- ప్రేమ పెళ్ళికి పెద్దలు అంగీకరించకపోవడమే కారణమా..??

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ లోని వావిలాలపల్లిలో ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్న సంఘటన కలకలం సృష్టించింది.ప్రేమ పెళ్లికి పెద్దలు అంగీకరించకపోవడమే కారణమని స్థానికులు భావిస్తున్నారు.వివరాల్లోకి వెళితే చొప్పదండి మండలానికి చెందిన ఇద్దరు ప్రేమికులు ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం సృష్టిస్తుంది. చొప్పదండి (మిగతా 2లో)






## ఏసీబీ వలలో ధర్మపురి మున్సిపల్ కమిషనర్

**సూర్య ధర్మపురి:**

జగిత్యాల జిల్లాలోని ధర్మపురి మున్సిపల్ కమిషనర్ కందుకూరి శ్రీనివాస్ లంచం పుచ్చుకుంటూ గురువారం ఏసీబీకి చిక్కారు. ధర్మపురి మున్సిపల్ కమిషనర్ కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కడంతో ధర్మపురిలో చర్చనీయాం శంగా మారింది. కాగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మున్సిపల్ ఎన్విరాన్మెంట్ ఇంజనీరు మహేశ్ నుండి రూ. 20,000 లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి పట్టుకున్నారు. రెగ్యులర్ వేతనం కోసం రూ 20,000 మహేష్ నుండి లంచం తీసుకుంటుండగా పట్టుకొని డీఎస్పీ రమణమూర్తి కేసు నమోదు చేశారు.

# మాజీ సర్పంచుల బిల్లులు వచ్చేనా....!!

**సూర్య, వీణవంక**

గత 2022న బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలన సమయంలో పనులు పూర్తయినప్పటికీ చేసిన పనులకు డబ్బులు ఇవ్వలేకపోయింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెలల గడుస్తున్నప్పటికి పట్టించుకోకా లేక పోతుందని అంటున్నారు. సుమారు 38 నెలలుగా చేసిన అభివృద్ధి పనులకు డబ్బులు వస్తాయని ఆశతో ఎదురు చూస్తున్న వారి ఆశలు అడియాశలు గానే మిగిలాయి. లక్షల రూపాయలు అప్పులు తెచ్చి పనులు పూర్తి చేస్తే ఆ డబ్బులకు వడ్డీలు కట్టలేక వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురి కావడమే కాక ఆత్మహత్య చేసుకోవాలన్నంత బాధగా ఉందని పలువురు ప్రజా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజాప్రతినిధులకు రావాల్సిన నిధులు విడుదల వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రతినెల అప్పులకు వడ్డీలు కట్టలేకపోతున్నాం....

**- కిష్టంపేట గ్రామ సర్పంచ్ బండారి ముత్తయ్య**

అప్పటి ప్రభుత్వ పెద్దల ఆదేశాలను కాదనలేక అప్పో... సప్పో చేసి ప్రగతి పనులను చేపట్టామని, పంచాయతీలను ఎంతో అభివృద్ధి చేశామని, ఇప్పటికి బిల్లులు రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతి నిర్వహణ కోసం లక్షల రూపాయలు అప్పులు చేయాల్సి వచ్చిందని, ప్రభుత్వం నుంచి బిల్లులు రాకపోవడంతో అప్పులు ఇచ్చిన వాళ్లు అడుగుతున్నారని అన్నారు. పంచాయతీలో పనుల కోసం నగలు తాకట్టు పెట్టి, అప్పులు చేసి సుమారుగా 1 కోటి 20 లక్షల రూపాయల అభివృద్ధి పనులు చేశానని, తెచ్చిన అప్పులకు ప్రతినెలా వడ్డీలు కడుతున్నానని అన్నారు. గత ప్రభుత్వం సర్పంచులను ఉరుకుల పరుగులు పెట్టించి అభివృద్ధి పనులు చేయించారని అన్నారు. అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ పెద్దలు, ప్రస్తుత మంత్రులు, ఎమ్మెల్యేలు సర్పంచుల గురించి మాట్లాడి అధికారంలోకి వచ్చాక సర్పంచుల అభివృద్ధికి చేసిన అప్పుల గురించి మాట్లాడడం లేదని ఎద్దేవా చేశారు. దీంతో సర్పంచ్ గా గెలిచిన సంతోషం లేదని ఎద్దేవా చేశారు. గ్రామ అభివృద్ధికి పరితపిస్తే అప్పులే మిగిలాయని, పరిస్థితిని తలుచుకుంటే భయమేస్తుందని, బిల్లులు చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.

## అప్పుల ఊబి నుంచి సర్పంచులను రక్షించాలి....

**- రెడ్డిపల్లి సర్పంచ్ పోతుల నర్సయ్య...**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలలో భాగంగా సర్పంచులు సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం గడిచిన సర్పంచ్ నిధులను మంజూరు చేయకపోవడంతో చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక, అసలు తీర్చలేక ఏళ్ల తరబడి నిరీక్షించాల్సి పరిస్థితి దాపురించిందని అన్నారు. ఈ క్రమంలోనే చాలా మంది గ్రామ ప్రథమ పౌరులు గత ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక అప్పుల భారంతో ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి కోసం అప్పు చేసి మరి రూ. 40 లక్షల కేటాయిస్తే ఇంత వరకు అనా పైసా రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి తమ బిల్లులు చెల్లించి తమను అప్పుల ఊబి నుంచి రక్షించాలని వేడుకుంటున్నారు.

# కఫిసో విశిష్ట మహిళ పురస్కారాలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





కరీంనగర్ ఫిలిం సొసైటీ ప్రతి ఏటా ప్రధానం చేసే కఫిసో విశిష్ట మహిళ పురస్కారానికి 2025వ సంవత్సరానికి గాను ముగ్గురు ప్రముఖ మహిళలను ఎంపిక చేసినట్లు కరీంనగర్ ఫిలిం సొసైటీ అధ్యక్షుడు పొన్నం డా.రవిచంద్ర, కార్యదర్శి లక్ష్మి గౌతమ్ తెలిపారు. ప్రఖ్యాత రచయిత్రి తంగేళ్ల శ్రీదేవి రెడ్డి, ప్రముఖ గాయని కనకవ్వ, ప్రసిద్ధ నర్తకి గుత్తా నాగదుర్గ లకు కఫిసో శిష్ట మహిళా పరిష్కారాలను ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. కరీంనగర్ ఫిలిం భవన్ లో మహిళా దినోత్సవం రోజు మార్చ్ 8న సాయంత్రం 6 గంటలకు పురస్కార ప్రధానోత్సవ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. తంగేళ్ల శ్రీదేవి రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లా ఆత్మకూరు కు చెందిన ప్రముఖ తెలుగు రచయిత్రి. నవలల తో పాటు కథలు కవితలు రాశారు. బతుకమ్మ బోనాలు లాంటి సందర్భాలలో అనేక పాటలు రాశారు. వివిధ అంశాలపై గొప్ప వ్యాసాలు రాశారు. దొరసాని సినిమాలో హీరో చెప్పే కవితలలో కొన్ని కవితలు శ్రీదేవి రాశారు. గతంలో తెలుగు విశ్వ విద్యాలయం కీర్తి పురస్కారంతోపాటు అనేక పురస్కారాలు పొందారు. గొట్టే కనకవ్వ ప్రసిద్ధ జానపద గాయని. ఆమె సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం బొడిగెపల్లి గ్రామ వాస్తవ్యురాలు. చిన్నప్పటినుండే నాటు వేసేందుకు కలుపు తీసేందుకు వెళ్లినప్పుడు తన తల్లి నుంచి జానపద పాటలు నేర్చుకుంది. యూట్యూబ్ ఫోక్ స్టార్ గా అందరికీ సుపరిచితురాలు. కొన్ని సినిమాలలో నటించింది. గుత్తా నాగదుర్గ ప్రసిద్ధ నృత్య కళాకారిణి. నల్గొండలో నాగదుర్గ నృత్యాలయం స్థాపించి వేలాది ప్రదర్శనలు ఇచ్చింది. యూట్యూబ్ సెన్సేషన్ గా అందరికీ సుపరిచితురాలు అని తెలిపారు.

## భాజపా లీగల్ సెల్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

**సూర్య కరీంనగర్ టౌన్**



ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ఘన విజయాన్ని సాధించడంతో గురువారం రోజున బిజెపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కోర్టులో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ సెల్కు చెందిన న్యాయవాదులు, పార్టీ సభ్యులు "తియ్యని పండుగ" పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. మిఠాయిల పంపిణీ చేస్తూ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు విజయాన్ని ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాజపా లీగల్ సెల్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ కె. శ్రవణ్ కుమార్, కో కన్వీనర్ కోలిపాక చంద్రమౌళి లు మాట్లాడుతూ ఈ ఎన్నికల ఫలితాల తో బిజెపి తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు. ఎన్నికలు జరిగిన నాలుగు ఉమ్మడి జిల్లాల్లో పార్టీ బలోపేతానికి దారి చూపాయన్నారు. గెలిచిన అభ్యర్థులు ఉద్యోగ ఉపాధ్యాయుల, పట్టభద్రుల, ప్రజా సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, ప్రతి ఒక్కరి ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకొని బిజెపిని మరింత బలోపేతం చేయాలన్నారు..విజయోత్సవ సంబరాల్లో భాజపా లీగల్ సెల్ సీనియర్ న్యాయవాదులు , జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**- బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవ్**

**సూర్య, వీణవంక**



గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పేర్కొన్నారు. వీణవంక మండల పరిధిలోని బేతిగల్ గ్రామంలో జరుగుతున్న భూలక్ష్మి - మహాలక్ష్మి - బొడ్రాయి సహిత పోచమ్మ తల్లుల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పాల్గొ న్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలి కారు. అనంతరం గ్రామంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఊరిని కంటికి రెప్పలా కాపాడుకునే గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమ పూజలో పాల్గొనడం సంతోషాన్ని కలిగించిందని, గ్రామంలోని ప్రజలందరూ పండగకు రావడం వలన గ్రామమంతా సందడిగా ఉందని అన్నారు. శ్రమ తీసుకుని ఇంతటి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్న కమిటి సభ్యులను అభినందించారు. ప్రతిష్ఠ మహోత్సవానికి తన వంతు సహకారంగా రూ. 2 లక్షలను ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బేతిగల్ గ్రామశాఖ కాంగ్రెస్ నాయకులు, వీణవంక మండల నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎస్పీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో గురువారం సిరిసిల్ల పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ అఖిల్ మహాజన్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు.సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రంలోని గదులను,పరీక్షల సరళిని పరిశీలించారు.విద్యార్థుల హాజరు శాతాన్ని ఆరా తీశారు.అనంతరం సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ అఖిల్ మహాజన్ లు కలిసి తనిఖీ చేశారు.ప్రతీ గదిని సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు.క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

## కరీంనగర్‌లో ప్రేమ జంట ఆత్మహత్య

*(మొదటి పేజీ తరువాయి)*

మండలం చెప్యాలపల్లికి చెందిన కొండపర్తి అరుణ్ కుమార్(24) అదే మండలం భూపాలపట్నానికి చెందిన నాంపల్లి అలేఖ్య(21) ప్రేమించు కున్నారు. కరీంనగర్ లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తున్న అరుణ్ కుమార్ డిగ్రీ చదువుతున్న అలేఖ్య ప్రేమించుకున్నారు. ఈ క్రమంలో అలేఖ్యకు వేరే వ్యక్తితో వివాహం కోసం సంబంధాలు చూస్తున్నారు. తమ ప్రేమ వివాహం జరగదని భావించిన ఇరువురు కరీంనగర్లో మిత్రుని ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. సంఘటన స్థలాన్ని కరీంనగర్ పోలీసులు సందర్శించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## కోరుట్ల మున్సిపల్ కమిషనర్ తిరుపతి సస్పెండ్...

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రచురితమైంది,ఈ కథనానికి స్పందించిన ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు, 160 ఎన్యూమ్యూరేటర్లు సమగ్ర సర్వే కోసం పని చేసినా డబ్బులు ఇవ్వకపోవటంపై సూర్య పత్రికలో వార్త ప్రచురితం కాగా విచారణ చేసినా అధికారులు నిజమేనని నిర్ధారించి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కమిషనర్ ను సస్పెండ్ చేశారు...ఇంచార్జీ కమీషనర్ గా కోరుట్ల ఎంపీడీవో రామకృష్ణ కు బాధ్యతలు అప్పగించారు.

## జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా మార్చి 1వ తేది నుండి 31 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## వైద్యులకు సన్మానం

**సూర్య కరీంనగర్ టౌన్**




జాతీయ దంతవైద్య దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో అనన్య దంత వైద్యశాల కరీంనగర్‌లో వైద్యులు డా. బద్దం సత్యనారాయణ రెడ్డి, డా.కుతూరు స్వర్ణలత లకు వారి సేవలను గుర్తించి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ మానువాడ శంకర్, కార్యదర్శి లయన్ నమవాల గిరిధర్ రావు, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ అక్కినపల్లి అజయ్ కుమార్, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ చిలుపూరి రాములు, లయన్ గోనె చంద్రారెడ్డి, మానస, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# విలాసాగర్ హైస్కూల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేసిన విద్యార్థులు

**సూర్య బోయినపల్లి**



మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ హై స్కూల్‌ను మంగళవారం పీఎంశ్రీ కింద ఎంపిక కాబడిన మండలంలోని నర్సింగాపూర్ ఎంపీపీ ఎస్ పాఠశాల ఒకటో తరగతి నుండి 5వ తరగతి విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు ఆ పాఠశాల హెచ్ఎం గుర్రం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు విలాసాగర్ హైస్కూల్‌కు ఉదయం ప్రార్థన సమయంకు చేరుకొని ప్రార్థనలో పాల్గొని పాఠశాలలోని లైబ్రరీ,సైన్స్ ల్యాబ్, త్రాగునీరు, డిజిటల్ తరగతులు, బాలసభ, క్రీడల తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మధ్యాహ్న భోజనం చేసి విద్యార్థులు పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి విద్యార్థుల అనుమానాలను నివృత్తి ఉపాధ్యాయుల ద్వారా చేసుకున్నారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి నెలుట్ల శ్రవణ్ కుమార్, విలాసాగర్ ప్రధానో ఉపాధ్యాయులు బొలగం శ్రీనివాస్‌లు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య రంగా అభివృద్ధి కోసం వివిధ పథకాలను ప్రవేశపెడుతూ వాటిని పాఠశాలల్లో అమలు అయ్యేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నయని,అందులో భాగంగా పిఎంశ్రీ ప్రవేశ పెట్టిందని ఈ పథకం కింద రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాల రెండో విడతలో ఎంపికైందని,ఈపథకం ద్వారా విద్యార్థులకు అన్ని రంగాలపై అవగాహన కలగడమే కాకుండా, పాఠశాల అభివృద్ధి నోచుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు ఆదేశాల మేరకు మండలంలోని అన్ని సౌకర్య కలిగి ఉండి, పురాతన హై స్కూల్ విలాసాగర్ ఎంచుకొని విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటనకు తీసుకెళ్లడం జరిగిందన్నారు .ఈ పథకం ద్వారా విద్యార్థులకు విద్యారంగం పట్ల మంచి అవగాహన కలుగుతుందని,ఈ పథకాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ శ్రవణ్ కుమార్, హెచ్ఎం బొలగం శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు ఎం రాజిరెడ్డి, శోభారాణి, జోష్నా రాణి,సురేందర్ రెడ్డి, పిడి ప్రభాకర్‌తో పాటు నర్సింగాపూర్ పి ఎం శ్రీ పాఠశాల ఉపాధ్యాయులు వోడ్నాల జగన్, సి ఆర్ పి తిరుపతి, తాత్కాలిక ఉపాధ్యాయులు దొంతర వేణి కళ్యాణి, జనగాం పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మీ అసమర్ధ పాలన మూలంగానే రైతులకు సాగునీరు లేక గోసపడుతున్నారు

**- బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాట్ల మధు**

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా బీఆర్ఎస్ నాయకులు మాట్ల మధు మాట్లాడుతూ పదవి లేదు రాగానే ఫ్రస్టేషన్లో కేకే మహేందర్ రెడ్డి కేటీఆర్‌పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడు.ఒక్క ప్రాజెక్టు కట్టలేదని మాట్లాడడం అవివేకం,మా ప్రభుత్వ హయాంలో పచ్చని పొలాలతో కళకళలాడిన ఈ ప్రాంతం ఇప్పుడు ఎందుకు నెర్రలు బారుతుంది,మా ప్రభుత్వ హయాంలో కాలువల ద్వారా నీళ్లు ఎట్ల వచ్చినయ్ ఇప్పుడేమయ్యింది,సిరిసిల్ల ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదని కేకే మాట్లాడడం హాస్యస్పదం, మల్కాపేట రిజర్వాయర్ ఎవరు కట్టారో నీకు తెల్వదా,ఇదే జిల్లాలో అన్నపూర్ణ,మిడ్ మానేరు ప్రాజెక్టులను ఎవరు కట్టించారు నీకు తెల్వదా, సిరిసిల్లను అన్ని రంగాల్లో సుభిక్షం చేసిన కేటీఆర్‌ను పట్టుకుని దుర్భాషలాడుతావా, మీ పార్టీ నాయకులే పెద్ద దొంగలు మీ పార్టీ నాయకులు మా పార్టీ నాయకులకు ఫోన్లు చేసి ఏం మాట్లాడుతున్నారో ఒకసారి తెలుసుకో, రంగనాయక సాగర్ ద్వారా మండలానికి నీళ్లు తేవడానికి కృషి చేసింది కేటీఆర్,అప్పుడు మా పార్టీలో ఉండి ఇప్పుడు మీ పార్టీలోకి వచ్చిన మీ నాయకులకు అడిగి తెలుసుకుంటే బెటర్, మీ అసమర్ధ పాలన మూలంగానే రైతులకు సాగునీరు లేక గోసపడుతున్నారు.తన సొంత డబ్బులను రైతులకు నష్టపరిహారం అందించి రైతులకు అండగా ఉన్న వ్యక్తి కేటీఆర్.కెసిఆర్ అంటే శనేశ్వరమా,రేషన్ డీలర్ల కోసం పైసలు వసూలు చేసిన నిన్నేమనాలి,వార్డు మెంబర్‌గా గెలువనోళ్లు కూడా కేటీఆర్‌ను విమర్శించడం సిగ్గుచేటు. మరోసారి కేటీఆర్‌పై అనవసర ఆరోపణ చేస్తే సహించేది లేదు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ పడగల మానస, మాజీ సర్పంచ్ కొయ్యడ రమేష్,ప్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి రమణారెడ్డి, బండి జగన్, ఇమ్మనేని అమర్ రావు,గుండు ప్రేమ కుమార్, కుర్మ రాజయ్య,మీసాల కృష్ణ, శ్రీకాంత్ రావు, కోడం సంధ్యారాణి,యాద నరేష్, నవీన్ రెడ్డి,కందుకూరి రామ గౌడ్,కృష్ణారెడ్డి,ఎగుర్ల కర్ణాకర్, సయ్యద్ అప్రోచ్,భీముని అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# అనునిత్యం ప్రజల కొరకు పోరాడే వ్యక్తి ఆది సీనన్న

**- కాముని వనిత**


**సూర్య సిరిసిల్ల టౌన్**



అనునిత్యం ప్రజల మధ్యలో ప్రజల కొరకు నిరంతరం కృషి చేసే వ్యక్తి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అని కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత అన్నారు.బిఆర్ఎస్ పార్టీకి చెందిన పుట్ట పావని గౌడ్ చేసిన వాక్యాలను ఖండిస్తూ అనునిత్యం ప్రజల మధ్యలో ఉండే ప్రజల సమస్యలు తెలుసుకునే వెక్తే ఆది శీనన్నని అన్నారు.వారి గురించి మాట్లాడే నైతిక హక్కు లేదంటూ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితువు పలికారు.మీ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబును కలవాలంటే పాస్పోర్ట్ వీసా కావాలని అందుకే రమేష్ బాబును జర్మనీ బాబు అని పిలిచేవారని మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు ప్రజల సమస్యలను పట్టించుకోని వ్యక్తిఅని,ఒకప్పుడు వేములవాడ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యేను కలవాలంటే పాస్పోర్ట్,వీసా కోసం లక్ష రూపాయలు ఖర్చు పెడితేతప్ప కలవలేని పరిస్థితని,ప్రస్తుతం నియోజక వర్గం ఎమ్మెల్యే అది శీనన్న ఎల్లవేళలా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సంక్షేమం కొరకు నిరంతరం కృషి చేస్తున్న గొప్ప వ్యక్తి అని అన్నారు. కెసిఆర్ ఫామ్ హౌస్ దగ్గరికి వెళ్లి ఎండిపోయిన కెనాల్‌ను చూపించి అది వేములవాడలోనే ఉందనే భ్రమలో మాట్లాడుతున్నావని,అధికారం పోయి మతి భ్రమించి మాట్లాడుతున్నావని ఇకనైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.

# మహిళాలు అన్ని రంగాలలో రాణించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**




మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని టీజీవో అధ్యక్షులు సమర్సన్,జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి అన్నారు.మహిళా,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం జిల్లా సమీకృత కార్యాలయంలోని ఆడిటోరియంలో మహిళలకి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం మాట్లాడుతూ మహిళలకి సమానమైన హక్కుల తోపాటు ప్రత్యేకమైన చట్టాలను కూడా ప్రభుత్వం కల్పిస్తుందని,గృహహింస నిరోధక చట్టం,పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణ,నిర్భయ చట్టాల ద్వారా మహిళలు వారి సమస్యలను ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఎన్నో శాఖల ద్వారా వారికి సహకారం అందిస్తుందని తెలియజేశారు. మహిళలు లైంగిక,మానసిక,శారీరక,ఆర్థిక వేధింపులను ఎదుర్కొంటున్నట్లయితే 181 టోల్ ఫ్రీ ద్వారా వైద్య, న్యాయం,పోలీస్,కౌన్సిలింగ్,షెల్టర్ వంటి సహాయాల్ని అందించడం జరుగుతుందని తెలిపారు.సఖి ఆధ్వర్యంలో నర్సింగ్ కాలేజీ కేంద్రంలోనూ మహిళలకు విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు.అనంతరం మహిళా అధికారులకు,సిబ్బందికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిరిసిల్ల ఆర్డీవో రాధా బాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మిషన్ భగీరథ ఈఈ జానకి, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు,డిఆర్ డి ఓ శేషాద్రి, మహిళా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వృద్ధాశ్రమ వాసి మృతి

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాధ అభాగ్యుల వృద్ధాశ్రమంలో గత నాలుగు సంవత్సరాల నుండి నివాసముంటున్న వృద్ధాశ్రమవాసి గోగు వంజరి విట్టల్ (77) గురువారం గుండెపోటుతో మృతి చెందాడు. విటల్ మృతి పట్ల ఆశ్రమ నిర్వాహకులు నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి వృద్ధాశ్రమంలో కుటుంబ సభ్యునివలె కలిసిమెలిసి ఉండి మాతో అన్ని విదాలుగా ఆత్మీయం అనుబంధాలను ఏర్పరచుకొని ఆకస్మికంగా గుండెపోటుకు గురై మరణించడం చాలా బాధాకరం. వీరి మృతితో వృద్ధాశ్రమ వాసులు తీవ్రమైన దిగ్భ్రాంతికి గురై కన్నీళ్లు పెట్టుకున్నారు. గోగు విట్టల్ మరణంతో వృద్ధాశ్రమంలో ఇప్పటివరకు నివాసముంటున్న వారిలో 30 మంది మరణించడం జరిగిందని నర్సయ్య గౌడ్ తెలిపారు.

# దంత వైద్యుల ఆధ్వర్యంలో 2 కే రన్

**సూర్య సిరిసిల్ల టౌన్**




దంత వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణంలో గురువారం రోజున ఇండియన్ ఎంత వైద్యుల అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల శాఖ ఆధ్వర్యంలో 2కె రన్,వాకింగ్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమం అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ గాట్ వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ పి.రాజు మాట్లాడుతూ దంత సంబంధిత సమస్యల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే 2కే రన్,వాకింగ్ ఉద్దేశమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డాక్టర్ ఎస్.సతీష్ కుమార్, డి.శ్యాంసుందర్ రెడ్డి, సిహెచ్.విజయకుమార్, శివరామకృష్ణ, రాజేందర్, గూడూరి రవీందర్, గోపీకృష్ణ, పూర్ణ చందర్, గీత, కీర్తి, త్రిసంధ్య, లహరి, ఆకాంక్ష, స్నేహ, దంత వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల సంబరాలు

**సూర్య ముస్తాబాద్**



పట్టభద్రుల ఎమ్మెల్సీగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చిన్న మైల్ అంజి రెడ్డి విజయం సాధించడంతో ముస్తాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున బిజెపి నాయకులు మండల అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంజాగౌడ్ మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయబోతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు మెరుగు అంజ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్,మండల ప్రధాన కార్యదర్శి బాద నరేష్,నాయకులు చిట్నేని శ్రీనివాసరావు, మహేందర్, చిగురు వెంకన్న,గూడ బాల్రెడ్డి,ఎదునూరి గోపికృష్ణ,పప్పుల శ్రీకాంత్, కోల కృష్ణ,ఎల్లగిరి,వరి వెంకటేష్,మీసా స్వామి,తదితర నాయకులు పాల్గొన్నారు.

# వీధి విక్రయ కేంద్రం ఆధ్వర్యంలో టీ స్టాల్

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణం లోని బతుకమ్మ ఘాట్ వద్ద మెప్మా వారి సౌజన్యంతో వీధి విక్రయదారు లకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించుటలో భాగంగా మహాలక్ష్మి మహిళా పొదుపు సంఘం మహిళలకు వీధి విక్రయ కేంద్రాన్ని కేటాయించి వారిచే టీ స్టాల్ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎస్ హెచ్ జి మహిళలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 7 మార్చి 2025

4


# పరీక్ష కాలంలో విద్యార్థులు ఆరోగ్యం కాపాడుకోవాలి

## - జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య, జగిత్యాల**

పరీక్ష కాలంలో విద్యార్థులు ఆరోగ్యం కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓల్డ్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు పాంప్లెట్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్) హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోయే పదవ తరగతి పరీక్షల నిమిత్తం ఉత్తమ ప్రతిభ కనబరిచేందుకు వారు మంచిగా పరీక్షలు రాయడానికి జై భవ విజయీభవ అనే పాంప్లెట్ ఆవిష్కరించి విద్యార్థులకు పాంప్లెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



రానున్న 10,వ తరగతి పరీక్షలు ఈ నెల 21వ తేదీ నుండి ప్రారంభం అవుతున్న నేపథ్యంలో విద్యార్థులు ఆరోగ్యానికి కాపాడుకోవాలని అన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలకు ప్రిపేర్ కావాలని తెలిపారు. రానున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ముఖ్యంగా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు ఉంటుందని అన్నారు. పరీక్ష కేంద్రాలలో కావాల్సిన లైటింగ్, బాత్రూమ్స్ త్రాగునీరు వంటి ఏర్పాట్లు చేస్తున్నాము అని తెలిపారు. ప్రశ్నపత్రాలు పరీక్ష కేంద్రాలకు ప్రోటోకాల్ ప్రకారం తరలించడం జరుగుతుంది ప్రశ్నపత్రాలు లీక్ కాకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో మాస్ కాపీయింగ్ కాకుండా సీసీ టీవీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతాయని వేసవికాలం నేపథ్యంలో విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద ఓ ఆర్ ఎస్, మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఆర్డీవో మధు సుధను, జిల్లా విద్యాధికారి రాము, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

## - జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్

**సూర్య, పెగడపల్లి**



రాబోయే వేసవి దృష్ట్యా నర్సరీలోని మొక్కల నిరంధించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘు వరన్ పేర్కొన్నారు. మండలంలోని బతిక పల్లి గ్రామంలో గురువారం ఎంజీఎన్ఆర్ఇజీఎస్ ద్వారా జరుగుతున్న పనులను ఆయన పర్యవేక్షించారు. అనంతరం నర్సరీని సందర్శించి మొక్కల పరిశీలించి, వేసవికాలంలో మొక్కలు ఎండిపోకుండా నీటి వసతులు ఏర్పాటు చేయాలని, పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో బి.అనిల్ కుమార్, టిఏ నాని, క్షేత్ర సహాయకులు ముంజ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య, జగిత్యాల**



జిల్లాలో నెల రోజుల పాటు పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పి సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# పెన్షనర్ల సామూహిక జన్మదిన వేడుకలు

**సూర్య, జగిత్యాల**



తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలో మార్చి 2025 మాసంలో జన్మించిన పెన్షనర్లకు సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని 22 మంది పెన్షనర్లకు శాలువలు, పూలమాలలతో మెమోంటోలు అందజేసీ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటం చేస్తామన్నారు. వచ్చే నెల చివరి నాటికి ఉద్యోగ విరమణ చేసిన వారికి టీ.ఈ.జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ కృషితో అన్ని బెనిఫిట్స్ అందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మం త్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, కే.సత్యనారాయణ, సంయుక్త కార్య దర్శి దిండిగాల విఠల్, మహిళా నేతలు కరుణ, విజయ లక్ష్మి, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు, మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, కిషన్ రావు, మురళీధర్, సూర్యనా రాయణ రాజు, ఎం.డి.ఇక్బాల్, సయ్యద్ యూసుఫ్, నారాయణ, దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అత్యాచార నిందితుడిని కఠినంగా శిక్షించాలి

## - కలెక్టరేట్ వద్ద ఆశాల నిరసన

**సూర్య, జగిత్యాల**



జిల్లాలో అత్యాచారానికి గురైన ఆశా కార్యకర్తకు న్యాయం చేయాలంటూ జిల్లా కలెక్టరేట్ ముందు గురువారం ఆశా కార్య కర్తలు నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆశాలు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని ఒడ్డె లింగాపూర్ ఆశా కార్యకర్తపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆశ కార్యకర్తలకు భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుడిని పట్టుకుని చట్ట ప్రకారం శిక్షించాలని లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జగిత్యాల జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ఆశాలు కలెక్టరేట్ ముందు బైఠాయించి ఆందోళన చేశారు. వైద్య సిబ్బంది, డాక్టర్లు స్వాతి లక్ష్మణ్, మాదేషి శిరీషా తదితరులు ఆశాల ఆందోళనకు మద్దతు తెలిపారు.

# కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**సూర్య, జగిత్యాల**



కొడిమ్యాల పోలీస్ స్టేషన్ ను ఎస్పీ అశోక్ కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది పని తీరు, పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సంతృప్తివంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవిలు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచి ంచారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహి ంచాలని అన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవా బుదారిగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు. ఎస్పీ వెంట ఎస్ఐ సందీప్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# అక్రమంగా మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

## - కే. జై సింగ్, జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అధికారి

**సూర్య, కోరుట్ల రూరల్**



ముందస్తు అనుమతి లేకుండా పట్టా మరియు ప్రభుత్వ భూముల నుండి మట్టిని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ అడిషనల్ డైరెక్టర్ ఏ డీ కే. జై సింగ్ తెలియచేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోరుట్ల మండలంలోని ఏకీన్పూర్, అయిలాపూర్ గ్రామాలలోని మట్టి గుట్టలను పరిశీలించారు, అక్రమంగా మట్టిని తరలించి వారిపై అపరాధ రుసుం విధింపుతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయతెలిపారు ఏడీ తో పాటు మండల తహసిల్దార్ కిషన్, గిర్దావర్ రాజేందర్ రావు, మండల సర్వేయర్ కుమారస్వామి పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు

**సూర్య, మేడిపల్లి/భీమారం**

మేడిపల్లి భీమారం రెండు మండలాలలోని గ్రామాలలో నూతనంగా సీ సీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణాలకు 1కోటి, 82లక్షల ఈ జి ఎస్ నిధులను మంజూరు చేస్తూ గురువారం రోజు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. మేడిపల్లి మండలానికి 77లక్షల నిధులు, భీమారం మండలానికి 1కోటి 23లక్షల నిధులు మంజూరు అయినాయి. నిధుల మంజూరుకు కృషిచేసిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామ కమిటీ నియామకం

**సూర్య, పెగడపల్లి**



మండలంలోని ఎల్లా పూర్ గ్రామంలో గురు వారం దళిత హక్కుల పోరాట సమితి నూతన గ్రామ కమిటీ నియామ కం ఆ సంఘ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాళ్ల భూమేశ్వర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడు మోదుంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శిగా మచ్చ అంజయ్య, ఉపాధ్యక్షుడిగా మోదుంపల్లి లక్ష్మణ్, ఎండపల్లి భాస్కర్, సంయుక్త కార్యదర్శి మహంకాళి కిరణ్, మోదం పల్లి నరసయ్య, కోశాధికారిగా ఆరెల్లి కనకయ్యను ఎన్నుకున్నట్లు భూమేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శనిగరపు ప్రవీణ్, మోదుంపల్లి మల్లయ్య, మల్లారపు నరసయ్య, ఆరేపల్లి మల్లయ్య, ఆరేపల్లి రాజయ్య, మోదుంపల్లి అంజయ్య, దీకొండ రాములు, మల్లారపు చిన్న నరసయ్య, మోదుంపల్లి నరసయ్య, మోదుంపల్లి అంజయ్య, మల్లారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ గురువారం తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీలో భాగంగా ఈవీఎం గోడౌన్‌ను గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నాయకులు, అదనపు కలెక్టర్ బి.ఎస్ లత కలిసి సందర్శించడం జరిగిందని తెలిపారు. వెంట ఆర్డిఓ మధు సుధన్, ఎమ్మార్వో రాంమోహన్ పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

## - మంథని జేఎన్టీయూ ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

క్రీడల్లో గెలుపోటములు సహజమని మంథని జేఎన్టీయూ ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ అన్నారు. మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బి-జోన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. కళాశాల ఆవరణ లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రీడా మైదానం లో అలుమిని క్రికెటర్లు, కళాశాల యాజమాన్య సహాయంతో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. టోర్నమెంట్‌లో పాల్గొం టున్న టీం సభ్యులను ప్రిన్సిపాల్ పేరుపేరున పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బులుసు విష్ణువర్ధన్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో ఆడాలని సూచించారు. వివాదాలకు తావులేకుండా తటస్థ ఎంపైర్లతో మ్యాచ్లు నిర్వహించాలన్నారు. టీంలను పంపించిన కళాశాలల యాజమాన్యాలకు ప్రిన్సిపాల్ కృత జతలు తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొంటున్న టీంలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, చక్కటి వసతులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాలకు చెందిన 12 టీంలు టోర్నమెంట్ లో పాల్గొంటున్నాయి. లీగ్ కం



నాకౌట్ పద్ధతిలో పోటీలు నిర్వహిస్తున్నారు. క్రీడాకారులకు ఉచిత వసతి తో పాటు భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో లైబ్రరీ ఇంచార్జి రమణ, పరిపాలనాధికారి సుమన్, ఏఇఇ ప్రభాకర్, కాంట్రాక్టర్ శ్రావణ్, పిడి సునీల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

**- సెమీ ఫైనల్లో మంథని జేఎన్టీయూ**

మొదటి రోజు జరిగిన రెండు మ్యాచ్ లలో మంథని జేఎన్టీయూ గెలిచి మొదటి సెమీ ఫైనల్ బర్త్ ను ఖాయం చేసుకుంది. ట్రినిటీ పెద్దపలి జట్టుతో జరిగిన మ్యాచ్లో మంథని జట్టు పది వికెట్ల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన ట్రినిటి కేవలం 19 పరుగులే చేసింది. లోధ్ నిఖిల్ 4, గణేష్ 2, సత్య 2 వికెట్లు తీశారు. మంథని జట్టు 2.3 ఓవర్లలో వికెట్ కోల్పోకుండా 20 పరుగులు చేసింది. అత్యుత్తమ బౌలింగ్ చేసిన లోధ్ నిఖిల్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్ లో మంథని జట్టు కొత్తగూడెంకు చెందిన అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలపై 34 పరుగుల తేడాతో గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన మంథని జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 121 పరుగులకు 9 వికెట్లు కోల్పో యింది. సత్య తేజ 40, కార్తికేయ పటేల్ 21 పరుగులు చేయగా క్రాంతి 3, ఉదయ్ ఎసం 2 వికెట్లు తీశారు. తదనంతరం అబ్దుల్ కలాం కళాశాల 87 పరుగులు మాత్రమే చేసింది. సత్యతేజ 3, లోద్ నిఖిల్ 2, వేణు యాదవ్ 2 వికెట్లు తీశారు. ఆల్ రౌండ్ ప్రతిభ చూపిన సత్యతేజ్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. ఉదయం హోరాహోరీగా జరిగిన మ్యాచ్ లో అబ్దుల్ కలాం జట్టు రెండు బంతులు మిగిలి ఉండగా ట్రినిటీ జట్టుపై ఐదు వికెట్ల తేడాతో గెలిచంది. మొదట బ్యాటింగ్ చేసిన ట్రినిటీ జట్టు 16 ఓవర్లలో 6 వికెట్లకు 125 పరుగులు చేసం ది. కెప్టెన్ అఫాన్ 40, పవన్ 37 పరుగులు చేయగా అబ్దుల్ కలాం బౌలర్లు విగ్నేష్ మూడు వికెట్లు తీశాడు. అబ్దుల్ కలాం జట్టులో లికిత్ ధోనీ 36 పరుగులు చేయగా అఫాన్ మూడు వికెట్లు తీశాడు. ఆల్రౌండ్ ప్రతిభ చూపిన విగ్నేష్ కు మ్యాన్ దక్కింది. బహుమతుల ప్రదానం లో అడ్రియాల ప్రాజెక్ట్ అసిస్టెంట్ మేనేజర్ శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గ అటవీ ప్రాంతంలో కారు చిచ్చు

## - మంటలను అదుపులోకి తెచ్చిన అల్ట్రాటెక్ కంపెనీ అధికారులు

**సూర్య, పాలకుర్తి**

రాజీవ్ రహదారిని ఆనుకొని ఉన్న బుగ్గ అటవీ ప్రాంతంతో పాటు బసంత నగర్ సిమెంట్ వర్క్స్ మెయిన్ రోడ్ వెంట కారు చిచ్చు సంభవిం చింది. బుధవారం సాయంత్రం నుండి ఈ మంటలు ప్రారంభమై గురువారం మధ్యాహ్నం వరకు దట్టంగా వ్యాపించాయి. పెద్ద ఎత్తున మంటలు అటు కంపెనీ మెయిన్ రోడ్ వెంట ఇటు రాజీవ్ రహదారి వెంట వ్యాప్తి చెందడంతో కంపెనీ అధికారులు బుధవారం అర్ధరాత్రి వరకు మంటలను ఆపేందుకు తీవ్రంగా శ్రమించారు. కంపెనీ సెక్యూరిటీ ఉన్నతాధికారి రవీందర్ రెడ్డి తోపాటు సేఫ్టీ అధికారులు ఇతర డైరీ ఫాంకు చెందిన అధికారుల నేతృత్వంలో కార్మికులు



సెక్యూరిటీ గార్డ్స్ మంటలనార్పేందుకు తీవ్రంగా శ్రమించారు కంపెనీ నుండి నీటి ట్యాంకర్లు తెప్పించి నీళ్లు చల్లుతూ మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అంతే కాకుండా గురువారం ఉదయం కూడా కంపెనీ సిబ్బంది మంటలను ఆర్పే ప్రయత్నాన్ని కొనసాగించారు. మరోవైపు జిల్లా అటవీశాఖ అధికారి శివయ్య నేతృత్వంలో ఇతర అధికారుల బృందం రాజు రహదారి గోదావరిఖని వైపు మంటలను ఆర్పేందుకు అన్ని ప్రయత్నాలు చేపట్టారు. మంటలు మరింత విస్తరించకుండా సకాలంలో కంపెనీ అధికారులు ప్రయత్నాలు చేపట్టడం పట్ల పలువురు అభినం దించారు అటవీ శాఖ అధికారులు కూడా కంపెనీ అధికారుల సహకారానికి కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. మంటలు ఆర్పే ప్రయత్నంలో కంపెనీ సెక్యూరిటీ అధికారులు డి రవీందర్ రెడ్డి, వెంకటస్వామి, ఇతర విభాగాలకు చెందిన అధికారులు భరత్ కుమార్. సెక్యూరిటీ సూపర్వైజర్ జై నరసయ్య ఆధ్వర్యంలో సెక్యూరిటీ గార్డులు పాల్గొన్నారు.

### పెళ్లికి వచ్చిన వారికి... మల్లె మొక్క రిటర్న్ గిఫ్ట్

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెళ్ళికి వచ్చిన వారికి మల్లె మొక్క ను రిటర్న్ గిఫ్ట్ కింద ఇచ్చారు. గురువారం సెంటినరీ కాలనీకి చెందిన కాంట్రాక్టర్ చింతిరెడ్డి సదారెడ్డి-రమాదేవి కుమారుడు




మణిదీప్ వివాహం మంథని మండ లం కన్నాల మాజీ సర్పంచ్ చిదురాల దామోదర్ రెడ్డి-మంగ కుమార్తె అభిజ్ఞతో రంగాపూర్‌లోని ఆర్ కె గార్డెన్ లో వివాహం జరిగింది. ఈ సందర్భంగా ఈ వివాహానికి వచ్చిన ప్రతి ఒక్కరికి రిటర్న్ గిఫ్ట్‌గా మల్లె మొక్కను ఇచ్చారు. ప్రకృతి మన ఊపిరి-మన బాధ్యత, ఈ చిన్న మొక్కను ప్రేమగా పెంచండి, ఒక గొప్ప మార్పుకు పునాది వేయండి అనే నినాదంతో ప్రకృతిని ప్రేమించే ఒక సామాన్య కుటుంబం అని ఆ వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఈ మొక్కను అందించారు. సుమారు 3 వేల మొక్కలు పంపిణీ చేశారు.

### శ్రీశైలం టన్నెల్ పనులలో 240 మంది సింగరేణి రెస్క్యూ సిబ్బంది

**సూర్య, సెంటినరీ కాలనీ**

శ్రీశైలం ఎస్ఎల్ బిసి టన్నెల్ పనులలో 240 మంది సింగరేణి రెస్క్యూ సిబ్బంది విధులు నిర్వహి స్తున్నారు. గత నెల 22వ తేదీ(13 రోజులు) టన్నెల్ కూలింది. ఇక్కడ



120 మీటర్ల పొడుగు, 8 మీటర్ల అడ్డంతో ఉన్న టన్నెల్ బోర్ మెషిన్ టన్నెల్ కూలినప్పుడు ఆ ఒత్తిడితో 250 మీటర్ల వెనుకకు ఆ యంత్రం వచ్చింది. ఈ క్రమంలో ఇక్కడ పనులు చేయడానికి నూనావత్ బలరాం ఆదేశాలతో సుమారు 250 మంది రెస్క్యూ టీం అహర్నిశలు కృషి చేస్తు న్నారు. రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇప్పటి వరకు ఈ పనులు పర్యవేక్షణకు అక్కడే ఉన్నారు. గురువారం రామగుండం క్వాలిటీ జీఎం, గతంలో రెస్క్యూలో అనుభవంలో ఉన్న దేబ్బులాల్ బైద్య గురువారం అక్కడికి చేరుకొని ఈ బాధ్యతలను జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నుంచి తీసుకున్నారు.

### సింగరేణి ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు

**సూర్య-గోదావరిఖని**



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం సింగరేణి కాలరీస్ రామగుండం ఏరియా-1 ఆధ్వర్యంలో పట్టణంలోని జీఎం కాలనీ మైదానంలో మహిళలకు వివిధ ఆటల పోటీలను నిర్వహించా రు. ఇట్టి పోటీలు ఏరియా సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ అధ్యక్షతన జరిగాయి. పిరమిడ్ విత్ గ్లాస్, బాల్ ఇన్ బాస్కెట్, లెమన్ ఇన్ స్పూన్, మ్యూజికల్ చైర్, సూదిలో దారం, త్రో బాల్ వంటి ఆటలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ఆర్.సి.ఓ.ఎ క్లబ్ లో బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని, మహిళా దినోత్సవం రోజు జరగబోయే కార్యక్రమాల్లో మహి ళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జీ-1 ఏరియా డీజీఎం పర్సనల్ డి.కిరణ్ బాబు, ఏఐటీయూసి నాయకులు మద్దె ఎల్లయ్య, సేవా జాయింట్ సెక్రటరి బీనాసింగ్, సీనియర్ పిఓలు హను మంతరావు, శ్రావణ్ కుమార్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ సంతోష్ రెడ్డి, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేశ్, సేవా కో-ఆర్డినేటర్ తిరుపతి తదితరులతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజకు కసరత్తు

**సూర్య, పాలకుర్తి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో భాగంగా పైలట్ గ్రామంగా ఎంపికైన రామారావు పల్లెలో త్వరలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. మండలానికి చెందిన రామారావు పల్లెను అధికారులు పైలెట్ పంచాయ తీగా గతంలో ఎంపిక చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అప్పటి సంబరాల కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే గ్రామంలో సమావేశాన్ని నిర్వహించి కార్యక్రమానికి నాంది పలికారు. మొత్తం 117 మంది లబ్ధిదారులను గ్రామంలో ఎంపిక చేశారు వీరందరి ఇళ్లకు త్వరలోనే భూమి పూజ నిర్వ హించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇటీవలనే ఈ కార్య క్రమాన్ని నిర్వహించాలని అనుకున్నప్పటికీ ఎమ్మెల్యే బిజీ షెడ్యూల్ కార ణంగా కార్యక్రమం జరగలేకపోయింది. అయితే త్వరలోనే ఈనెల 10వ తారీకు నా కార్యక్రమాన్ని నిర్వహించాలనే ఆలోచనలో అధికారులు ఉన్నట్లు సమాచారం. ఈ విషయంలో వారు ఎమ్మెల్యేతో సంప్రదింపులు జరుపు తున్నట్టు తెలిసింది.

### జిల్లా పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్ష, కార్యదర్శులు గా నిశాంత్, మహేందర్**

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లా పంచాయతీ కార్య దర్శుల ఫోరం కమిటీని గురువా రం పెద్దకాల్వల క్యాంపులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. జిల్లా అధ్యక్షులుగా డి.నిశాంత్, ప్రధాన కార్యదర్శిగా మహేందర్, అసోసి యేట్ అధ్యక్షులుగా కృష్ణ, ఉమా పతి రెడ్డి, ఉపాధ్యక్షులుగా శరత్, భాను ప్రసాద్, సాగర్ రావు, శ్రవణ్, నరేష్, మసీయొద్దీన్, జాయింట్ సెక్రటరీ లుగా తిరుపతి, మౌనిక, అంజలి, సత్యనారాయణ రెడ్డి, సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాజ్ కుమార్, కోశా ధికారిగా మారుతి, ప్రచార కార్యదర్శి గా సోనియా, కల్చరల్ కార్యదర్శిగా లలిత, ఈసీ మెంబెర్లుగా జుహిబ్, కిరణ్ కుమార్, రవి, సతీష్, టి. రవి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల కుగాను తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం రాష్ట్ర అధ్య క్షులు సందిలా బలరాం, అసోసి యేట్ అధ్యక్షులు శ్రవణ్, టిఎన్ జి వో జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో సత్కరించారు.

### 565 క్వార్టర్లు ఖాళీ...తీసుకున్నవి 108 క్వార్టర్ లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా కు సంబంధించిన క్వార్టర్ల కౌన్సిలింగ్ ను 8వ కాలనీలోని సిఇఆర్ క్లబ్ నందు నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో 565 క్వార్టర్లకు గాను 233 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా కౌన్సిలింగ్‌కి 127 మంది హాజరయ్యారు. అందులో 108 మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అఫిషియేటింగ్ ఎస్ఓటు జీఎం ఎస్.సంతోష్ కుమార్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, సివిల్ ఇఇ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్, క్వార్టర్ సెక్షన్ ఇంచార్జ్ క్లర్క్ మమత, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి,జయ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఫలితాలలో నైతికంగా విజయం తనదే

## - పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నిన్న జరిగిన ఎమ్మెల్సీ ఫలితాలలో నైతికంగా విజయం తనదేనని పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను నామినేషన్ వేసినప్పటి నుండి కాంగ్రెస్ నాయకులు తనకు ఫోన్ చేసి నామినేషన్ విత్ డ్రా చేసుకోవాలని ఒత్తిడి తీసుకొచ్చారని అన్నారు. అలాంటి ఒత్తిళ్లకు తలవంచకుండా పోటీలో ఉన్నందుకు తన మీద కుట్రపూరితంగానే బిజెపి కాంగ్రెస్‌లు తమ ఓటర్ల వద్దకు వెళ్లి ప్రలోభాల గురిచేసి డబ్బుతో వారి ఓట్లను కొనుగోలు చేసిందని కాంగ్రెస్ పార్టీలోని ముఖ్య నాయకులు ట్రస్మా సంఘం నేతలకు ఫోన్ చేసి భయభ్రాంతులకు గురిచేసి తమకు పడే ఓట్లను వారి వైపుకు తిప్పుకున్నారని జాతీయ పార్టీలను చెప్పుకొని ఓటుకు నోటు ఇచ్చి కొనడం సరైన పద్ధతి కాదని దీనికి ఎలక్షన్లు ఎందుకు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వమే నేరుగా ఎమ్మెల్సీ పదవులను అక్రస్ పెడితే కనీసం ప్రభుత్వానికి ఇంత డబ్బులను సమకూరుతాయి అని అన్నారు. ఎలక్షన్ కమిషన్ ఇప్పటికైనా స్పందించి గూగుల్ పే, ఫోన్ పేల ద్వారా జరిగిన ట్రాన్సక్షన్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏది ఏమైనా నైతిక విజయం మాదేనని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించిన బిజెపి అభ్యర్థి అంజి రెడ్డి గారికి కంగ్రాజులేషన్ తెలియజేస్తూ కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ (CRT)ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని సర్వ శిక్ష అభియాన్ (SSA) ఉద్యోగులకు ఇచ్చిన హామీలను పరిష్కరించి వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెగ్యులరైజ్ చేయాలని, కస్తూరిబా గురుకులాలలో పనిచేసే కాంటాక్ట్ టీచర్లకు సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రత కల్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి వారికి హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ లు వర్తింప చేయాలని వారి సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని అన్నారు. పట్టభద్రుల ఎలక్షన్లు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని తాను ప్రతి సమస్యపై తన గలాని వినిపిస్తానని పట్టభద్రులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తానని అన్నారు. తాను ప్రజల పక్షవాదినని ప్రజలతో మమేకమై ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు.

# ప్రజలు బీజేపీని ఆదరిస్తున్నారు...

## - మార్చి 8 న కరీంనగర్ ర్యాలీని విజయవంతం చేయండి - రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ల రమేష్

**సూర్య తిమ్మాపూర్ /కరీంనగర్ ప్రతినిధి**



కాంగ్రెస్ బూటకపు హామీలతో విసుగు చెందిన ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ల రమేష్ పేర్కొన్నారు. ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను బీజేపీ గెలవడంతో తిమ్మాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం తిమ్మాపూర్ కేంద్రంలో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా కూడా ప్రజలకిచ్చిన హామీలు నెరవేరడం లేదని ఆరోపించారు.నిరుద్యోగుల విషయంలో, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమయిందని అన్నారు. శాసన మండలిలో ప్రశ్నించే వ్యవస్థను పంపిస్తున్నందుకు ఓటర్ల కు ధన్యవాదములు తెలిపారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తాను చాటాలని కోరారు.ఉత్తర తెలంగాణ పరిధిలో రెండు ఎమ్మెల్సీలను గెలుచుకొని ప్రభుత్వానికి ప్రత్యాంన్యాయంగా ఏదిగామని అందుకే కార్యకర్తల సత్తాను ప్రభుత్వానికి తెలిసేలా మార్చి 8న కరీంనగర్‌లో నిర్వహించే భారీ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, దళిత మోర్చా అధ్యక్షులు ఎల్కపల్లి స్వామి,ఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,ఉప్పులేటి జీవన్, కానుగంటి మధుకర్ రెడ్డి,కామెర వెంకటేష్, రామిడి మహేందర్ రెడ్డి, కసాడి సంపత్,సిరిసిల్ల నర్సయ్య, రేగూరి సుగుణాకర్, బండి స్వామి, బూర్గు శ్రీనివాస్ రెడ్డి, పిట్టల మహేష్, వీణవంక అంజి, సుతేష్, తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ టోర్నమెంట్ సభ్యులకు జెర్సీల బహుకరణ

**సూర్య మేడిపల్లి/భీమారం**



మండలంలోని వెంకట్ రావు పేట్ గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్ సభ్యులకు గురువారం రోజు మాషా అల్లా ఆన్లైన్ సర్వీస్ ప్రొప్రైటెర్ గులాం మహమ్మద్ జెర్సీ లను బహుకరించారు.ఈ సందర్భంగా గులాం మహమ్మద్ మాట్లాడుతూ యువకులు క్రీడా రంగంలో ముందుకు రావాలని కోరారు. మునుముందు యువకులు క్రీడలలో రాణించి గ్రామానికి గొప్ప పేరు తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్, సుధవేనీ భూమేష్, సయ్యద్, ఉత్కం అజయ్, చెట్పల్లి రాజేష్,స్వామి,మునుగురి వినోద్,ఉత్కమ్ నరేష్, ప్రేమ్, సలీం, గంగాధర్, రమేష్, సురేష్‌లు పాల్గొన్నారు.

## జానపద గీతం పోస్టర్ ఆవిష్కరించిన నటుడు ప్రభాకర్

**సూర్య జగిత్యాల**



యాడికి పోతున్నవే సుజాత జానపద గీతానికి సంబంధించిన పోస్టర్‌ను ప్రముఖ సీరియల్ నటుడు ప్రభాకర్ ఆవిష్కరించారు. జగిత్యాల లోని బాలాజీ థియేటర్ ఆవరణలో గురువారం జరిగిన ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రభాకర్ కూతురు దివిజా ప్రభాకర్, సినీ హీరో అభినవ మణికంఠ, దర్శకుడు ధనరాజ్ లెక్కల, గరుడవేగ అంజి, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ముక్కు అజయ్ తదితరులు పాల్గొన్నారు. జగిత్యాల జిల్లాలో చిత్రీకరిస్తున్న జానపద గీతాలు ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పొందుతున్నాయని ప్రభాకర్ అన్నారు. సాయి నిహాల్ మ్యూజిక్ ఛానల్‌లో విడుదలైన యాడికి పోతున్నవే సుజాత జానపద గీతాన్ని ఆదరించాలని కోరారు.

## మేడిపల్లిలో బీ జె పీ పార్టీ సంబరాలు

**సూర్య మేడిపల్లి**



ఇటీవల జరిగిన ఎం ల్ సీ ఎన్నికలలో బీ జె పీ పార్టీ ఉపాద్యాయ అభ్యర్థి మల్క కొమురయ్య పట్టభద్రుల అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి లు విజయం సాధించటం పట్ల గురువారం రోజు మేడిపల్లి మండల కేంద్రంలో బీ జె పీ పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బీ జె పీ పార్టీ పార్లమెంట్ కో కన్వీనర్ దశరథ రెడ్డి మండల ప్రెసిడెంట్ ముంజ శ్రీనివాస్ లు మాట్లాడారు.ఎం ఎల్ సీ ఎన్నికలలో బీ జె పీ పార్టీ అభ్యర్థులు విజయం సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో రాబోయే రోజులలో జరుగబోయే ఎన్నికలలో కాషాయం జెండా ఎగరటం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు అన్నాడి జలపతి రెడ్డి,కొండాపూర్ తాజా మాజీ ఎంపీటీసీ మ్యాకల రాజు, కాచారాం,వెంకట్ రావు పేట్ తాజా మాజీ సర్పంచ్‌లు చిట్యాల సురేష్, జగన్ రెడ్డి, నాయకులు ఏస్ ఎన్ రెడ్డి, గోస్కి మధు,చంద రమేష్, లింగా రెడ్డి, వడ్లగట్ట గణేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**సూర్య ముస్తాబాద్**

పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి 9 గురు పేకాట రాయుళ్లను అరెస్టు చేశారు. ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపిన వివరాల ప్రకారం ముస్తాబాద్ మండలం రామలక్ష్మణ పల్లె గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు ఎస్సై సిహెచ్ గణేష్ తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేయగా పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుంచి 13,340 రూపాయల నగదును, ఒక కారును, నాలుగు ద్విచక్ర వాహనాలను, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై గేమింగ్ యాక్ట్ ప్రకారం ఎస్సై సిహెచ్ గణేష్ కేసు నమోదు చేశారు.

## కాంగ్రెస్ పాలనపై వ్యతిరేకతతోనే ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ఉన్న వ్యతిరేకతతోనే ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వచ్చాయని బిజెవైఎం రాష్ట్ర నాయకులు సింగిరాల రామరాజు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటి తీర్పు వచ్చిందని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు, పట్టభద్రులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారని, ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు తెలుసుకోవాలని, కాంగ్రెస్ సర్కార్ పతనానికి కౌంట్ డౌన్ మొదలైందన్నారు.

## కార్మికుల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలి

**సూర్య, హుజురాబాద్**



గ్రామపంచాయతి కార్మికుల వేతనాల బకాయిలను వెంటనే చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని కోరుతూ గురువారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కార్యాలయంలో కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే పిఏ శివరాం కు వినతి పత్రం అందజేసిన అనంతరం కార్మిక సంఘ నాయకులు కొప్పుల శంకర్ మాట్లాడుతూ రాబోయే మార్చి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో గ్రామపంచాయతి కార్మికులకు ప్రభుత్వమే బడ్జట్‌లో విధులు కేటాయించి నేరుగా వేతనాలు ఇవ్వాలని అన్నారు. ప్రతి గ్రామపంచాయతిలో రెండు, మూడు నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని, పంచాయతి కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ రావు, బోయినపల్లి రమాపతి రావు, మాట్ల భాస్కర్, సిఐటియు మండల కో కన్వీనర్ కొంకట చంద్రయ్య, ఆదేపు అరవింద్, ఉమ్మడి రాజు, శ్రీకాంత్, సుశీల, రాధ, లింగయ్య, మహేష్, రత్నాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యుత్ వినియోగదారులకు విజిలెన్స్ పోలీసు, విద్యుత్ శాఖ వారి విజ్ఞప్తి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఇటీవల కాలములో కొంతమంది వ్యక్తులు మీటర్ తిరగకుండా చేస్తామని వినియోగదారుల వద్దకు వచ్చి డబ్బులు తీసుకొని మీటర్‌లోని కొన్ని వైర్లను కట్ చేయడం జరుగుతుందని మా దృష్టికి వచ్చింది. ఇలా చేయడం విద్యుత్ శాఖ పరంగా, చట్ట రీత్యా నేరంగా పరిగణించబడు తుందని విజిలెన్స్ ట్రాన్స్కొ ఇన్స్పెక్టర్ ఎస్.బాబా తెలిపారు. కావున ఇలాంటి వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవదని కోరారు. ఇలా ఎవరైనా వచ్చిన యెడల మా దృష్టికి తీసుకు రావాలని తెలిపారు.కావున దయచేసి విద్యుత్ వినియోగదారులకు చేయు మనవి ఏమనగా మీటర్ తిరగకుండా చేస్తామని ఎవరైనా వచ్చిన యెడల మీ సమీప పోలీస్ స్టేషన్‌లో గాని విజిలెన్స్ ట్రాన్స్కొ పోలీస్ స్టేషన్లో గాని ఫిర్యాదు చేయగలరని కోరుతున్నమన్నారు.

## తెలంగాణలోనూ బిజెపి సర్కార్ రాబోతుంది

### - బీజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షులు గంటల రమణారెడ్డి

**సూర్య, చొప్పదండి**



తెలంగాణలోనూ రాబోవు రోజుల్లో బీజేపీ సర్కార్ రాబోతుందని బీజేవైఎం మాజీ జిల్లా అధ్యక్షులు గంటల రమణారెడ్డి అన్నారు. పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించిన చిన్నామయ్ అంజిరెడ్డి, కొమురయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో బీజేపీ బలపడుతోంది అనడానికి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు నిదర్శనం అన్నారు.ప్రధాని మోడీ, కిషన్ రెడ్డి, బండి సంజయ్‌ల కృషితో ఇక్కడ కూడా డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడుతుందని ఆశభావం వ్యక్తం చేస్తూ ఇందుకు కష్టపడ్డ కార్యకర్తలకు రమణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## చొప్పదండిలో బీజేపీ శ్రేణులు సంబరాలు

**సూర్య, చొప్పదండి**



భారతీయ జనతా పార్టీ బలపరిచిన డాక్టర్ చిన్నమైల్ అంజి రెడ్డి ఎమ్మెల్సీగా గెలుపొందిన సందర్భంగా చొప్పదండి బీజేపీ రూరల్ శాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా టపాసులు పేల్చి, స్వీట్లు పంచారు.అనంతరం చొప్పదండి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ విజయానికి కారకులైన బూత్ ఇన్చార్జిలకి పచ్చీసు అచ్చాస్ ప్రబారీలకు,సీనియర్ నాయకులకు,జిల్లా పదాధికారులకు,రాష్ట్ర పదాధికారులకి బూత్ అధ్యక్షులకి ముఖ్యంగా కార్యకర్తలకు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా ఓటేసి ఆదరించిన గ్రాడ్యుయేట్లకు కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో తిరుగులేని శక్తిగా బిజెపి

## - శనివారం విజయోత్సవ ర్యాలీ - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించి తిరుగులేని శక్తిగా అవతరించిందని, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి గెలుపు చారిత్రకమైందని బిజెపి జిల్లా అధ్య క్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువా రం రోజున బిజెపి జిల్లా కార్యాలయంలో శనివారం రోజున చేపట్టబోయే విజయోత్సవ ర్యాలీ సంద ర్భంగా ముఖ్య నేతలతో సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడు తూ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు విజయం సాధించి చరిత్ర సృష్టించారన్నారు. బిజెపి కి ఈ ఎన్నికల్లో అండగా నిలిచిన టీచర్స్, పట్టభద్రుల కు, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులు కార్యకర్తలు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజే స్తున్నట్లు చెప్పారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత స్పష్టంగా కనబడింద న్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాయ మాటలు మోసపూరితమైన హామీలతో గద్దెనెక్కి, అన్ని వర్గాల ప్రజలను ఇబ్బంది పెడుతుందన్నారు. ప్రధానంగా ఉద్యోగులు,పట్టబద్రులు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, అందుకే ఎన్నికల్లో చెంపపెట్టు లాంటి తీర్పు ఇచ్చారన్నారు. బిజెపిని ఎదుర్కోవడానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఏకమై, అనేక కుట్రలు కుతంత్రాలు చేసి, విచ్చలవిడి డబ్బులు పంపిణీ చేసిన ఆ రెండు పార్టీలకు గుణపాఠం వచ్చే విధంగా టీచర్స్ పట్టభద్రులు తీర్పు ఇచ్చార న్నారు. బిఆర్ఎస్ అవుట్డేటెడ్ పార్టీ అయిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంటర్ మొదలైందని, తెలంగాణలో బిజెపి శకం ఆరంభమైందన్నారు. శనివారం రోజున కరీంనగర్ లో బీజేపీ టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇట్టి విజయోత్సవ ర్యాలీకి ముఖ్య అతిధులుగ బీజేపీ రాష్ట్ర అధ్య క్షులు, కేంద్ర మంత్రివర్యులు జి.కిషన్ రెడ్డి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరవుతున్నారని తెలిపారు. ఇట్టి విజయోత్సవ ర్యాలీ శనివారం రోజున మధ్యాహ్నం 3:00కు కరీంనగర్లోని వైశ్య భవన్ నుండి ప్రారంభమై తెలంగాణ చౌక్ వరకు కొనసాగుతుందన్నారు. ఇట్టి విజయోత్సవ ర్యాలీని బిజెపి శ్రేణులు విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇట్టి సమావేశంలో మాజీ శాసనసభ్యులు బోడిగె శోభ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, సీని యర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, కరీంనగర్ పార్లమెంట్ కన్వీ నర్ బోయిన్ పల్లి ప్రవీణ్ రావు, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, రంగు భాస్కరాచారి, సాయిని మల్లేశం, కళ్లెం వాసు దేవ రెడ్డి, కోశాధికారి వైద రామానుజం, స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య జిల్లా అధికార ప్రతినిధులు బొంతల కళ్యాణ్ చంద్ర, అలివేలు సమ్మిరెడ్డి, బండ రమణారెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ, నాయకురాలు శిల్ప వేదం, ఎస్సీ, ఎస్టి మోర్చా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్, కట్టరాజు లతోపాటు వివిధ మండలాల అధ్యక్షులు, జోన్ అధ్యక్షులు, ఇన్చార్జులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజెపి చీకటి ఒప్పందం

## - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజెపి చీకటి ఒప్పందం చేసుకున్నాయని, కేసులకు భయపడే కెసిఆర్ బిజెపికి మద్దతు ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజ కవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆరోపించారు. ఎన్నికల్లో బిజెపి కోట్లాది రూపాయలను వెదజల్లి ధన ప్రవాహంతోనే గెలిచిందని విమర్శించారు.గురువారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీకి భయపడే బిజెపితో కేసీఆర్ చీకటి ఒప్పందం చేసుకొని, లోపల నుంచి మద్దతు ఇచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలువద్దనే దురుద్దేశంతోనే బీఆర్ఎస్ బిజెపి ఒకటయ్యాయని పేర్కొన్నారు. కేసుల నుంచి బయట పడందుకే కేసీఆర్ కొత్త నాటకం ఆడారని, చేసిన పాపం ఊరికే పోదని చెప్పారు. నరేంద్ర మోడీ ఎక్కడ తమ కుటుంబాన్ని ఇబ్బందులు పాలు చేస్తాడని భయంతోనే కెసిఆర్ బిజెపికి సపోర్ట్ ఇచ్చారని మండిపడ్డారు. బిజెపి నేతలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కోట్లాది రూపాయలను విచ్చలవిడిగా వెదజల్లారని ఆరోపించారు. ఆ పార్టీ రోజు రోజుకు ఆదరణ కోల్పోతున్నదని, ప్రజలు నమ్మడం లేదని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నిరుద్యోగులకు పదేళ్ల కాలంలో ఎన్ని ఉద్యోగాలు కల్పించారు వారికి ఏం న్యాయం చేశారు బిజెపి నేతలు ఆత్మ వంచన చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి పిట్టకథలు చెప్పుకుంటూ కాలం వెళ్ళదిస్తున్నారు తప్ప గ్రాడ్యు యేట్లు, నిరుద్యోగులకు ఉపాధి అవకా శాలు కల్పించలేక పోయారని మండిపడ్డారు. దమ్ముంటే బిజెపి నేతలు కేంద్ర ప్రభుత్వం 11 ఏళ్ల కాలంలో నిరుద్యోగులకు ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందో వెల్లడించాలని సవాల్ విసిరారు.

# కాపర్ వైర్ దొంగల అరెస్ట్

**3సూర్య,చొప్పదండి**



చొప్పదండి పోలీస్ స్టేషన్ పరిధిలో కాపర్ వైరు దొంగిలిస్తున్న ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ గొల్లపల్లి అనూష తెలిపారు. ఎస్ ఐ తెలిపిన వివరాలు ప్రకారం చొప్ప దండికి చెందిన శ్రీరామ ఇంజనీరింగ్ అండ్ ఎలక్ట్రానిక్స్ షాపు గోదాంలో ఉన్న కాపర్ వైర్ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేశారని షాప్ యజమాని బద్దం వెంకట్ రెడ్డి ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసి విచారణ చేస్తున్న క్రమంలో గురువారం చొప్పదండిలో వెహికల్ చెకింగ్ చేస్తున్న సమయంలో బస్టాండ్ దగ్గర ఇద్దరు వ్యక్తులు ఒక పెద్ద సంచి తో అనుమానస్పదంగా కనిపించగా పోలీసులను చూసి పారిపోతున్న క్రమంలో వారిని పట్టుకున్నారు.పట్టుబడ్డ వారు గోగులకొండ మహేష్, కడారి అభిషేక్గా గుర్తించగా వారి వద్ద ఉన్న సంచిలో రాగి తీగ ఉన్నది.విచారించగా గోగులకొండ మహేష్, రామ్ టెక్ శివప్రసాద్, కడారి అభిషేక్లు స్నేహితులు.వీరు ఈజీ మనీ కోసం దొంగ తనాలకు అలవాటు పడిన గోగులకొండ మహేష్ శివ ప్రసాదులు ఇది వరకు వేములవాడలో బైక్ దొంగతనం చేసి జైలుకు వెళ్లి వచారు.కడారి అభిషేక్ గంజాయి కేసులో జైలుకు వెళ్ళి వచ్చాడు.వీరు ముగ్గురు కలిసి శ్రీరామ ఇంజనీరింగ్ అండ్ ఎలక్ట్రానిక్స్ షాప్ లో కాపర్ వైర్ దొంగతనం చేసి చొప్పదండికి చెందిన గుండేటి హరీష్ సహాయంతో చింతల ప్రసాద్ అనే వ్యక్తికి సుమారు 100 కిలోల రాగి అమ్మారు.వెహికల్ చెకింగ్లో పై ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్ ఐ తెలిపారు.

# ఎమ్మెల్సీల గెలుపు పట్ల బిజెపి నేతల సంబరాలు

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు ఆద్వర్యంలో పట్ట భద్రుల టీచర్ ఎమ్మెల్సీలు గెలవడంతో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో బిజెపి నాయకులు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.దీనికి కరీంనగర్ తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు హాజరై మాట్లా డుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ డబ్బులు పంచిన గెలవలేదని, సిట్టింగ్ స్థానాలు కోల్పోయిందని,అన్నారు సంవత్సర కాలం లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయడం విఫలమైందని, నిరుద్యోగ, టీచర్ ల 317 జీవో రద్దుకు బండి సంజయ్ అన్న రాష్ట్ర అధ్యక్షుడి హెూదాలో గత సంవత్సరం ప్రభుత్వం పై పోరాటం చేశారని, అక్రమ కేసులు పెట్టి బండి సంజయ్ ని జైలుకు పంపింది నిరుద్యోగ యువత, టీచర్లు గుర్తించి బిజెపి బలపరిచిన ఇద్దరు ఎమ్మెల్సీలను గెలిపిం చారని, రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు ఖాయమని అన్నారు, ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు రంగు భాస్కర చారి, ఆకుల రాజేందర్, మాజీ అధ్యక్షులు జీడి మల్లేష్, అప్పం మధు, కైలాసకోటి గణేష్, బచ్చు శివన్న, కొండ్ల నగేష్, మూకుంద సుధాకర్, కొండపర్తి ప్రవీణ్,మోడం రాజు, ఉడుగుల మహేందర్, పల్లెపు రవి, ఉడుగుల రవి, రాజేష్ ఠాకూర్, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, రాము పాల్గొన్నారు.

# ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్లో మగువ కిట్టి ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు మహిళా దినో త్సవ వేడుకలు చేసుకోవడం జరిగింది. ఈ వేడుకల్లో మహిళలు ఇలా అందరూ ఆటపాటలతో కేక్ కటింగ్ చేసుకొని సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మగువా కిట్టి నిర్వాహకురాలు చకిలం స్వప్న, శ్రీనివాస్, రాధా, శ్వేత, ఉమా, షాలిని, ఉష, ప్రవళిక, సంధ్య, సాహితి, ఝాన్సీ, కృష్ణవేణి, లక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రశాంతంగా ఇంటర్ సెకండియర్ పరీక్షలు

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్రవ్యాప్తంగా గురువారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షలు హుజురాబాద్ పట్టణంలోని మూడు పరీక్ష కేంద్రాలలో ప్రశాం తంగా జరిగాయి. హుజురాబాద్ లోని మూడు పరీక్షా కేంద్రాలలో 746 మంది గాను 720 మంది పరీక్ష వ్రాసినట్లు విద్యాశాఖ అధికారులు తెలి పారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 284 మందికి 277 మంది, కాకతీయ జూనియర్ కళాశాలలో 240 మంది గాను 228 మంది, మైనార్టీ గురుకుల పాఠశాలలో 222 మంది గాను 215 మంది పరీక్షలకు హాజరైనట్లు ఆయా కేంద్రాల చీఫ్ సూపరిండెంట్లు ప్రసాద్, కుమారస్వామి, వేణుమాధవులు తెలిపారు.

# మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంద రాజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణిం చాడు. వారి కుటుంబ సభ్యులను అతిధి బిల్డర్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి గురువారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, మల్లారెడ్డి పల్లె మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, దేశాయి పల్లె కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, కర్ర తిరుపతి రెడ్డి, సమ్మిరెడ్డి, కర్ర రాంగోపాల్ రెడ్డి, దావు రాజిరెడ్డి, గణేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట ట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో జరిగే పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను గురువారం హుజురా బాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ సందర్శించి తనిఖీలు చేశారు. ఈ నెల 6 నుండి 15 వరకు పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షల నిర్వహణ ప్రభుత్వం చేస్తున్నందున ఆయా పరీక్షలు జరుగుతున్న తీరును ఆయన పట్టణంలోని వివిధ పాఠశాలలను సందర్శించి తనిఖీలు చేశారు. విద్యా ర్థులకు పరీక్షల సమయంలో ఎలాంటి ఏర్పాటు ఆయా పాఠశాలలు చేశాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రీ ఫైనల్ పరీక్షలను నిర్వహించాలని, పరీక్ష సమయం కూడా ప్రభుత్వం సూచించిన సమయంలోనే నిర్వహించాలని అన్నారు. ప్రీ ఫైనల్ పరీక్షల ముందే ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పిల్లలకు మధ్యాహ్న భోజనం అందేలా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి పాఠశాల పదవ తరగతి విద్యార్థులు ప్రీ ఫైనల్ పరీక్షలు రాయడానికి అనుకూలమైన వసతులు ఏర్పరచాలని అన్నారు.

# కిట్స్ఐజెన్ - 25 పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం సింగా పూర్లోని కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో ఈ నెల 20, 21వ తేదీల్లో జరిగే కిట్స్ఐజెన్ – 25 కార్యక్రమం గురువారం హుస్నాబా ద్ మాజీ ఎమ్మెల్యే, కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీ సెక్రటరీ గుడికళ్ సతీష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ శంకర్, కళాశాల రిజిస్టర్ డాక్టర్ వి. రాజేశ్వరరావు, ఉత్సవ సమన్వయ కర్తలు డాక్టర్ సునీత, రాజు, ఐవి నరేష్, విజేందర్ శర్మ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో నైతిక విజయం కాంగ్రెస్‌దే

**- ఓటమి మరింత బాధ్యతను పెంచింది - పార్టీ తనకు ఏబాధ్యత అప్పగించిన బాధ్యతతో నిర్వహిస్తా**

**- రానున్న రోజుల్లో ప్రత్యక్ష రాజకీయాల్లోనే కొనసాగుతా - అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టెక్నికల్ గా తాను ఓడిపోయినప్పటికీ నైతిక విజయం మాత్రం తనదేనని పట్టభద్రులంతా తనకు అండగా నిలిచి ఓట్లు వేశారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి వెల్లడించారు.. గురువారం ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి తనకు మరింత బాధ్యతను పెంచిందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ వాదిగా పార్టీలో మరింత చురుకుగా పని చేస్తానని.. పార్టీ పటిష్టతకు అధిష్టానం తనకు ఏ బాధ్యత ఇచ్చిన నిర్వహిస్తానని వెల్లడించారు.. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీలో నాయకత్వ లోపం స్పష్టంగా కనబడుతుందని... పార్టీ ప్రక్షాళనకు తనవంతుగా కృషి చేస్తానని వెల్లడించారు..రాబోయే రోజుల్లో పార్టీ కార్యకర్తలు నాయకులతో కలిసికట్టుగా పని చేసేలా కృషి చేస్తానన్నారు..చెల్లుబాటు కానీ ఓట్లు 11శాతం 28686 ఓట్లు తన ఓటమికి కారణమని ఆవేదన వ్యక్తం చేశారు.. చెల్లుబాటు కానీ పదివేల ఓట్లు తనకు వచ్చేవేనని వెల్లడించారు.. ప్రతిపక్షాలు సోషల్ మీడియా వేదికగా చేసిన విష ప్రచారాన్ని పట్టభద్రులు పట్టించుకోలేదని ఓటర్లు మాత్రం తనకు మద్దతు పలికారని వెల్లడిం చారు. టెక్నికల్ గా తాను



ఓటమిపాలైనా నైతికంగా తానే విజయం సాధించానని వెల్లడించారు..పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకోసం కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ శ్రేణులకు, అల్ఫోర్స్ కుటుంబ సభ్యులకు సిపిఐ సిపిఎం టీజేఎస్ వివిధ కుల సంఘాల నాయకులకు మరియు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని తనకు అండగా నిలిచిన మంథని శాసనసభ్యులు ఐటీ శాఖ మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. .ఎన్నికలకు ముందు 42 నియోజకవర్గాల్లో పట్టభద్రులకు ఇచ్చిన హామీల అమలుకు రేపటి నుంచే నా కార్యాచరణ ఉంటుందని .అవసరమైతే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని తెలిపారు..చొప్పదండి వేములవాడ,సిరిసిల్ల లో కాస్త వెనుకబడి ఉన్నామని పేర్కొన్నారు.. చెల్లుబాటు కానీ ఓట్లపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించాలని..50 శాతం ప్లస్ వన్ ఓటు రాకపోయినా విజేతనుఎలా ప్రకటించారని ఆవేదన వ్యక్తం చేశారు..కాంగ్రెస్ పార్టీలో లోటుపాట్లపై పార్టీ పెద్దలకు నివేదిక ఇస్తానని పార్టీలో స్తబ్దత నెలకొందని పార్టీ శ్రేణులను ఉత్సాహ పరిచేందుకు కృషి చేస్తానని పునరుద్ఘాటించారు.

# దస్గర్వాడీ పాఠశాల విద్యార్థిని పరామర్శించిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మంకమ్మతోటలోని దస్గర్వాడీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతూ కోతి వస్తుందన్న భయంతో మొదటి అంతస్తు నుంచి దూకిన బాలుడిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి గురువారం పరామర్శించారు. కొద్ది రోజుల క్రితం ధస్గర్ వాడి పాఠశాల 8వ తరగతి విద్యార్థి రఘువర్ధన్ పాఠశాలలో ఉండగా కోతి రావడంతో మొదటి అంతస్తు నుంచి కిందకి దూకాడు. దీంతో అతడి కాలి ఎముకలు విరిగాయి. కొద్దిరోజులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందాడు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బాలుడిపై ప్రత్యేక శ్రద్ధ చూపి కరీంనగర్లో మెరుగైన చికిత్స ఇప్పిస్తున్నారు. కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం రఘు వర్ధన్ తో మాట్లాడారు. భయం వీడాలని, బాగా చదువుకోవాలని సూచించారు. అవసరమైన పుస్తకాలు తెప్పిస్తానని చెప్పారు. అనంతరం ఆసుపత్రిలో త్వరలో ప్రారంభించనున్న క్రిటికల్ కేర్ విభాగాన్ని సందర్శించారు. ఈ భాగంలో రోగుల కోసం ఏర్పాటు చేయబోయే సౌకర్యాలు పట్ల ఆస్పత్రి సూపరింటెండెంట్ కు పలు సూచనలు చేశారు.కలెక్టర్ వెంట ఆస్పత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ ఎం ఓ డాక్టర్ నవీనా ఉన్నారు.

## సర్జరీ విజయవంతం చేసిన వైద్య బృందానికి అభినందనలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య - పెద్దపల్లి ప్రతినిధి**



సిజేరియను సెక్షన్ సర్జరీని విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. కాటారం మండలానికి చెందిన సంధ్య నెలలో నిండిన గర్భిణి, ఆమె కు ప్లేట్ లెట్స్ 74 వేలు మాత్రమే ఉండడం గమనించిన వైద్యులు సకాలంలో స్పందించి పేషంట్ బంధువులకు కౌన్సిలింగ్ నిర్వహించి కావాల్సిన జాగ్రత్తలతో సిజీరియన్ సెక్షన్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ అనసూయ ,డాక్టర్ రాము, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ డాక్టర్ల బృందాన్ని, ఆసుపత్రి సిబ్బందిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. దంత వైద్య దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రజలకు సేవలు అందిస్తున్న దంత వైద్యులు డాక్టర్ విజయ్ మరియు డాక్టర్ సుస్మిత, సీనియర్ డాక్టర్లు, ఆర్.ఎం.ఓ లకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఆసుపత్రి లో మాతా శిశు ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, జిల్లా ఆసుపత్రిలో దంత వైద్య సేవలు ప్రజలకు చెరువులో ఉన్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# పసుపును ఎలా కొనుగోలు చేస్తున్నారు..

**- కలెక్టర్ సత్యప్రసాద్ - మార్కెట్ యార్డు సందర్శన కొనుగోలుపై ఆరా**

**సూర్య మెట్‌పల్లి:-**

మెట్‌పల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో కొనసాగుతున్న పసుపు కొనుగోలును ఎలా చేస్తున్నారని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆరా తీశారు. గురువారం కలెక్టర్ అధికారులతో కలసి మార్కెట్ యార్డు ను సందర్శించారు. వ్యాపారులతో మాట్లాడి పసుపు ఎలా కొనుగోలు చేస్తున్నారు. ఎక్కడికి ట్రాన్స్ పోర్ట్ చేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడి పసుపు కు క్వింటా కు మద్దతు ధర ఎలా ఉన్నదని అడిగి తెలుసుకున్నారు.కాడి రకం పసుపు క్వింటాకు 8 నుంచి 10 వేలు గోల రకం రూ.7 నుండి 8 వేలు, చూర రకం రూ. 6 నుండి 7 వేలు మద్దతు ధర ఉందని ఉడకని పసుపు కు ధర తక్కువగా పలుకుతుందని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. పసుపు కొనుగోలు, వేలంను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. దళారుల నుండి ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పసుపు మద్దతు ధర విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని రైతులకు తెలిపారు.



**మున్సిపల్ కార్యాలయం తనిఖీ...**

మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిశీలించారు. ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు ఎన్ని దరఖాస్తులు ప్రాసెస్ చేయబడ్డవని ఆరా తీశారు. టౌన్ ప్లానింగ్ కార్యాలయాన్ని సందర్శించి ఎల్ ఆర్ ఎస్ లాగిన్ ను స్వయంగా పరిశీలించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, ఉద్యానవన శాఖ అధికారి శ్యాం ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ మోహన్, టౌన్ ప్లానింగ్ అధికారి రాజేంద్రప్రసాద్, అశోక్ సంబంధిత అధికారులు ఉన్నారు.

# పెండింగ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**సూర్య సిరిసిల్ల టౌన్**

జిల్లాలోని రహదారుల,భవనాల నిర్మాణ పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెండింగ్ రోడ్లు,భవనాల పనుల పురోగతిపై ఆర్అండ్బి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో రోడ్లు భవనాల శాఖ పరిధిలో 12 రోడ్లు,8 భవనాలు,7 బ్రిడ్జిల నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.రోడ్లు భవనాల శాఖ పరిధిలో పెండింగ్ రహదారి పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.నిర్మాణ పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపు ఏదైనా తాత్సారం ఉంటే వివరాలను అందించాలని సూచించారు.జిల్లాలో జరుగుతున్న ప్రతి రోడ్డు నిర్మాణ స్థితిగతుల వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటిని వేగవంతంగా పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు.రోడ్డు నిర్మాణ పనులకు ఇసుక సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని,నాణ్యత ప్రమాణాలను



పాటించాలని అన్నారు.వీర్నపల్లి పాఠశాల సమీపంలో సి.సి రోడ్డు నిర్మాణానికి అవసరమైన ఇసుక కేటాయింపులు చేయాలని సంబంధిత తహసీల్దార్ కు చరవాణిలో ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల కోడ్ కూడా ముగిసిందని అవసరమైన ప్రతిపాదనలు తయారు చేసి పనులు వెంటనే జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. 166 కోట్లతో చేపట్టిన వైద్య కళాశాల పనులు పురోగతిలో ఉన్నాయని నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని,వేములవాడ ఆలయ అభివృద్ధి పనులు,అన్నదాన సత్రం,ఎల్లారెడ్డిపేట మండలం లోని వీర్నపల్లి వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ముస్తాబాద్ మండలంలో తహసీల్దార్ కార్యాలయం నిర్మాణం,కోర్టు భవనాల నిర్మాణ పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ.ఈ.వెంకటరమణయ్య,డి.ఈ.లు శాంతయ్య, కిరణ్ కుమార్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గురువారం జిల్లాలో గల ఈవీఎం గోడౌన్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ లో భాగంగా ఈవీఎం గోడౌన్ ను గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల నాయకులు, అదనపు కలెక్టర్ బి.ఎస్ లత కలిసి సందర్శించడం జరిగిందని తెలిపారు.కలెక్టర్ వెంట ఆర్డీఓ మధు సుధన్, ఎమ్మార్వో రాంమోహన్, తదితరులు పాల్గొన్నారు.



